Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 8] AMARAVATI, MONDAY, 20th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th March, 2023.

## L. A. Bill No. 8 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1 (1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 3rd February, 2023.

2, In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, in section 17, under sub-section (5),- Amendment of Section 17. Act No.30 of 1987.

(1) Before the existing proviso, the following proviso shall be inserted, namely,-

"Provided that, in every Board of Trustees of a religious institution, one Nayee Brahmin shall be appointed as a Trustee.

Notwithstanding anything contained in section 15, One Nayee Brahmin shall be appointed as a trustee in the already constituted Boards of Trustees.".

(2) In the existing proviso, the word "further" shall be inserted between the words "provided" and "that" and this proviso shall be read as second proviso.

Repeal and savings. Ordinance No.3 of 2023.

3. (1) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2023, is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

There are 24,699 temples published under sec.6 of the Act. Of which, 1,234 temples are having income above Rs.5 lakhs. In 97 departmentally managed temples, tonsuring activity going on with 1,121 Nayee Brahmins. There are nearly 1,169 Nayee Brahmins working as Bhajantries in the Devasthanams. Nearly 100 persons are working as ear piercers. 500 persons are working as Pallaki bearers, on consolidated / daily wage labours. In fact, Nayee Brahmins working in privately managed temples volume is more than the departmentally managed temples. The Nayee Brahmins are deeply associated with Hindu culture and more particularly in temple traditions. There is every need to upkeep the age old traditions of Hindu society. Irrespective of the Agama, every temple needs a Nayee Brahmin for doing suddhi activity, offering music to Deity, etc. Nayee Brahmin plays an important role in providing services to the Pilgrims visiting various temples all over the State. Among the various hindu occupational groups and communities, Nayee Brahmins as a specific class among occupation groups, are deeply ingrained in the affairs of the temples and temple traditions. Such Nayee Brahmins deeply involved in the continuance of the age-old traditions of the temples are facing lot of problems like health hazards, low income etc.

In order to ensure continuance of rich and ancient traditions connected with the Temples and to secure their participation in administration of the Temple as mandated under Section 24 of the Act for continuance of the custom, usage, tradition and sampradayams of the temple concerned, it is necessary that the Trust Boards constituted under the Act, comprise mandatorily, a member of Nayee Brahmin community. Such a measure would ensure upkeep and revival of the age old temple traditions. To achieve this object duly treating the Nayee Brahmins working in traditional temple system, it is decided to incorporate provision mandating the inclusion of one member of the Trust Board belonging to Nayee Brahmin Community. Hence the present amendment by way of inserting a proviso to Section 17(5) of the Act.

As of present, there are 610 temples to which Trust Boards are required to be constituted. It is necessary that the present amended provision be utilised for securing the inclusion of a member of Nayee Brahmin community as a member of the Trust Board of the Temples. While the Legislature is not in session, circumstances as narrated hereinabove,

exist warranting immediate action, to secure the objective of inclusion of Nayeebrahmins in the Trust Boards of Temples.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No. 3 of 2023) was promulgated by the Governor on 2nd February, 2023 which was published in Andhra Pradesh Gazette dated 3rd February, 2023.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**KOTTU SATYANARAYANA,**
DEPUTY CHIEF MINISTER,
MINISTER FOR ENDOWMENTS.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment) Bill, 2023, after it is passed by the State Legislature, may be reserved by the Governor for the consideration and assent of the President under article 31 -A of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.
## 2023లోని 8వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 3 ఫిబ్రవరి, 2023వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 17వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (5) క్రింద,- — 17వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 30వ చట్టము.

(1) ప్రస్తుతమున్న వినాయింపుకు ముందు ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా;

"అయితే, మతపరమైన సంస్థ యొక్క ప్రతియొక ట్రస్టీల బోర్డులో ఒక నాయీబ్రాహ్మణుడు ట్రస్టీగా నియమించబడవలెను.

15వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికీ, ఇప్పటికే ఏర్పాటు చేసిన ట్రస్టీల బోర్డులో ఒక నాయీబ్రాహ్మణుడు ట్రస్టీగా నియమించబడవలెను.".

(2) ప్రస్తుతమున్న వినాయింపులో "అయితే" మరియు "అనగా" అను పదముల మధ్య "ఇంకనూ" అను పదమును చొప్పించవలెను మరియు ఈ వినాయింపును రెండవ వినాయింపుగా చదువుకోనవలెను.

3. (1) ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది. — రద్దు మరియు మినహాయింపులు. 2023లోని 3వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఈ చట్టములోని 6వ పరిచ్ఛేదము క్రింద ప్రచురించబడినట్టి 24,699 దేవాలయములు ఉన్నందున, వాటిలో 1,234 దేవాలయములు రూ.5 లక్షలకుపైగా ఆదాయమును కలిగి ఉన్నాయి. శాఖావరమైన నిర్వహణలో ఉన్న 97 దేవాలయములలో 1,121 నాయీబ్రాహ్మణులతో తలక్షౌర ప్రక్రియ జరుగుచున్నది. దాదాపుగా 1,169 నాయీబ్రాహ్మణులు భజంత్రీలుగా దేవస్థానములలో పనిచేయుచున్నారు. రమారమి 100 మంది చెవులు కుట్టువారుగా పనిచేయుచున్నారు. 500 మంది ఏకమొత్తం జీతంపైన/ రోజువారీ కార్మికులుగా పల్లకీ మోయు పనిచేయుచున్నారు. వాస్తవంగా, ప్రైవేటు నిర్వహణలో ఉన్న దేవాలయములలో పనిచేయుచున్న నాయీబ్రాహ్మణుల పనిభారం, శాఖాపరంగా నిర్వహించే దేవాలయములలోని దాని కంటె ఎక్కువగా ఉన్నది. నాయీబ్రాహ్మణులు హిందూ సంస్కృతితో మరీ ముఖ్యంగా దేవాలయ సాంప్రదాయములతో గాఢమైన సహసంబంధాలను కలిగియున్నారు. హిందూ సమాజములో అనాదిగా ఉన్న సాంప్రదాయములను నిలబెట్టుకొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆగమతో సంబంధము లేకుండా శుద్ధి కార్యకలాపమును నిర్వహించుటకు, భగవంతునికి సంగీతము వినిపించుట తదితరములకుగాను ప్రతియొక దేవాలయమునకు నాయీబ్రాహ్మణుని అవసరమున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ దేవాలయములను సందర్శించుచున్న తీర్థయాత్రికులకు సేవలను అందించుటలో నాయీబ్రాహ్మణులు ప్రముఖపాత్ర పోషించుచున్నారు. వివిధ హిందూ వృత్తిపర గ్రూపులు మరియు సమాజములలో నాయీబ్రాహ్మణులు, ఒక నిర్దిష్టమైన వర్గముగా దేవాలయములు మరియు దేవాలయ సాంప్రదాయ వ్యవహారములలో గాఢముగా అంతర్నిహితమై ఉన్నారు. అనాదిగా వచ్చుచున్న దేవాలయ సాంప్రదాయములను కొనసాగించుటలో ప్రగాఢముగా ప్రమేయమై ఉన్న అట్టి నాయీబ్రాహ్మణులు ఆరోగ్య సమస్యలు, తక్కువ ఆదాయము మొదలగు వంటి అనేక సమస్యలను ఎదుర్కొనుచున్నారు.

దేవాలయములకు సంబంధించిన విలువైన మరియు పురాతన సాంప్రదాయములు కొనసాగేటట్లు చూచుటకు మరియు సంబంధిత దేవాలయ రీతి, రివాజు, ఆనవాయితి మరియు సాంప్రదాయములను కొనసాగించుటకై చట్టములోని 24వ పరిచ్ఛేదము క్రింద ఆదేశించినట్లుగా దేవాలయ నిర్వహణలో వారి భాగస్వామ్యం ఉండేటట్లు చూచుటకుగాను ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన ట్రస్టు బోర్డులు, నాయీబ్రాహ్మణ సామాజిక వర్గము నుండి ఒక సభ్యుడిని తప్పనిసరిగా కలిగియుండుట అవసరమై ఉన్నది. అట్టి చర్య, అనాదిగా వచ్చుచున్న దేవాలయ సాంప్రదాయములను నిలబెట్టేటట్లు మరియు పునరుద్ధరించేటట్లు చూస్తుంది. సాంప్రదాయక దేవాలయ వ్యవస్థలో పనిచేయుచున్న నాయీబ్రాహ్మణులను తగిన విధముగా ఆదరిస్తూ ఈ లక్ష్యాన్ని సాధించడానికై, నాయీబ్రాహ్మణ సామాజిక వర్గమునకు చెందిన వారిని ట్రస్టు బోర్డులో ఒక సభ్యునిగా చేర్చవలెనని ఆదేశిస్తూ నిబంధనను చేయుటకు నిర్ణయించడమైనది. అందుచేత చట్టములోని 17(5) పరిచ్ఛేదమునకు ఒక వినాయింపును చేర్చుట ద్వారా ప్రస్తుత సవరణ చేయవలసి ఉన్నది.

ప్రస్తుతము 610 దేవాలయములకు ట్రస్టు బోర్డులు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. దేవాలయముల ట్రస్టు బోర్డు సభ్యునిగా నాయీబ్రాహ్మణ సామాజిక వర్గ సభ్యుడిని చేర్చుటను సాధించుటకై ప్రస్తుతం సవరించిన నిబంధనను ఉపయోగించుట అవసరమైయున్నది. కాగా, శాసనమండలి సమావేశములో లేనందున, దేవాలయముల ట్రస్టు బోర్డులలో నాయీబ్రాహ్మణులను చేర్చవలెనను ఉద్దేశమును సాధించుటకై సత్వర చర్య తీసుకొనుటకై పైన పేర్కొన్న పరిస్థితులు ఏర్పడినవి.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 2, ఫిబ్రవరి 2023వ తేదీన మాన్యశ్రీ గవర్నరు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను ఆంధ్రప్రదేశ్ గెజెటునందు 3, ఫిబ్రవరి 2023వ తేదీన ప్రచురించబడినది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

కొట్టు సత్యనారాయణ
ఉప ముఖ్యమంత్రి
దేవదాయ ధర్మదాయ శాఖ.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కొట్టు సత్యనారాయణ
ఉప ముఖ్యమంత్రి
దేవదాయ ధర్మదాయ శాఖ.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.